క్లుప్తంగా

భోజన కేంద్రం ప్రారంభం

చౌటుప్పల్ : పట్టణంలో హెచ్‌ఆర్‌సీ ఆర్టీఐ ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన రూ.10 భోజన కేంద్రాన్ని గురువారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. పది రూపాయల భోజనాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ శ్యాంకుమార్, మొగుదాల రమేష్, బొడిగె బాలకృష్ణ, మలిగె మల్లేష్, చెరుకు లింగస్వామి, ఎరుకల సాయి, కరీం, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికీ గుర్తింపు



రమనగోని శంకర్‌ను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

చౌటుప్పల్ : పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికీ గుర్తింపు లభిస్తుందని బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు అన్నారు. ఇటీవల టెలికాం అడ్వయిజరీ బోర్డు మెంబర్‌గా నియమితులైన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్‌ను గురువారం లింగోజిగూడెం గ్రామంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోశిక పురుషోత్తం, వనం ధనుంజయ్య, బడుగు కృష్ణ, గోశిక భావనాఋషి, గోశిక మురళి, బుడ్డ సురేష్, అమృతం దశరథ, గోశిక నరహరి, హరికృష్ణ, మధు, ఊదరి రంగయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

బోరెడ్డి అయోధ్యరెడ్డికి సన్మానం



సన్మానిస్తున్న నాయకులు

తుర్కపల్లి: ప్రభుత్వ సీపీఆర్‌ఓగా నియమితులైన బోరెడ్డి అయోధ్యరెడ్డిని గురువారం మండలంలోని దెయ్యంబండా తండాకు చెందిన నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆయన పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. తండా అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాడోత్ శ్రీనివాస్‌నాయక్, మాడోత్ లక్ష్మన్‌నాయక్, మాడోత్ లచ్చిరాంనాయక్, మాడోత్ నరేందర్‌నాయక్, వంకుడోత్ రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఇరుకుల రామకృష్ణకు..

భువనగిరిటౌన్ : వాసవి క్లబ్ ఇంటర్ నేషనల్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన ఇరుకుల రామకృష్ణను గురువారం భువనగిరికి చెందిన పలువురు నాయకులు సన్మానించారు. అదేవిధంగా అధ్యక్షుడిగా ఎన్నికైన రామచంద్రన్‌కు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో మంచాల ప్రభాకర్, బల్లి సోమశేఖర్, పాలకుర్తి వేణుమాదవ్, ఉన్నారు.

ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని వావిళ్లపల్లి గ్రామంలో రైతులకు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ గురువారం ఆ గ్రామ రైతులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఐతరాజు చంద్రయ్య, చింతకాయల జంగయ్య, సత్తయ్య, గణేష్, నర్సింహ, పెంటయ్య, జంగయ్య తదితరులున్నారు.

భవన నిర్మాణ పనులు పూర్తిచేయాలి

భువనగిరిటౌన్ : జిల్లా కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న అంబేద్కర్ భవనం పనులను వెంటనే పూర్తిచేయాలి, అదేవిధంగా అంబేద్కర్ విగ్రహాన్ని సెంటర్ చౌరస్తాలో ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం దళిత సంఘాల ఆధ్వర్యంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రామచ్రంయ్య, రవివర్ధన్, శివలింగం తదితరులు ఉన్నారు.

పాదయాత్రకు స్వాగతం

చౌటుప్పల్ : ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి నల్లగొండ జిల్లాలోని చెర్వుగట్టు దేవాలయం వరకు నోముల శేషు ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర గురువారం చౌటుప్పల్ పట్టణానికి చేరుకుంది. పాదయాత్రకు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు.

లూయిస్ బ్రెయిలీకి నివాళి



బ్రెయిలీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అన్నపూర్ణ

భువనగిరిటౌన్ : లూయిస్ బ్రెయిలీ జయంతిని గురువారం పట్టణంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ శాఖ ఇన్‌చార్జ్ అధికారి అన్నపూర్ణ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ మెంబర్లు (అంధులు) బి.నర్సింహులు, మల్లేశం ఉన్నారు.

ఆధార్ కేంద్రం లేక అవస్థలు

- నాలుగు నెలల క్రితం యాదగిరిగుట్టలో ఉన్న ఆధార్ సెంటర్‌ను బ్లాక్ చేసిన అధికారులు
- అప్పటినుంచి మండల వాసులకు సేవలు దూరం
- నూతన సెంటర్‌ను ఏర్పాటు చేయాలని వేడుకోలు



తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో మూసి ఉన్న ఆధార్ కేంద్రం

యాదగిరిగుట్ట రూరల్: యాదగిరిగుట్ట మండల కేంద్రంలో ఆధార్ కేంద్రం లేకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. గతంలో మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆధార్ సెంటర్‌ని ఏర్పాటు చేశారు. నాలుగు నెలల క్రితం ఆ ఆధార్ కేంద్రాన్ని వివిధ కారణాల చేత అధికారులు బ్లాక్ చేశారు. అప్పటి నుంచి మండలవాసులకు ఆధార్ సేవలు దూరమయ్యాయి. అనేక మందికి ఈ విషయం తెలియకపోవడంతో వివిధ గ్రామాల నుంచి ఆధార్ సేవల కోసం మండలానికి వస్తున్నారు. ఆధార్ సెంటర్ మండల కేంద్రంలో లేకపోవడంతో తిరిగి వెళ్లిపోతున్నారు.

భువనగిరికి వెళ్లాల్సిన పరిస్థితి..

ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతిఒక్కరికి ఆధార్ కార్డు తప్పనిసరిగా మారింది. ప్రభుత్వ పథకాలు పొందాలన్న, పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలన్న, ఇతర గుర్తింపు పత్రాలు తీసుకోవాలన్న, బ్యాంకులో ఖాతా తెరవాలన్న, రుణాలు తీసుకోవాలన్న, ఇటీవల ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సులో ప్రవేశపెట్టిన ఉచిత ప్రయాణానికి కూడా ఆధార్ కార్డు అవసరం పడుతుంది. అయితే మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ లేకపోవడంతో కొత్తగా ఆధార్ నమోదు చేసుకోవాలన్న.. కార్డులో చిరునామా మార్పులు, తప్పొప్పుల సవరణ చేసుకోవాలన్న మండల వాసులు జిల్లా కేంద్రమైన భువనగిరికి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. తీరా అక్కడకి వెళ్లాక ఇంటర్నెట్, ఇతర సాంకేతిక సమస్యలతో పనులు జరగడం లేదని, అక్కడ పట్టణ ప్రజలతో పాటు, ఇతర మండలాల ప్రజలు కూడా రావడంతో రద్దీ నెలకొంటుందని ప్రజలు వాపోతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తక్షణమే యాదగిరిగుట్టలో ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నాం. ఆధార్‌లో మార్పులు, చేర్పుల కోసం జిల్లా కేంద్రమైన భువనగిరి ప్రాంతానికి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. మా ఆధార్ కార్డులో పేరును మార్చడానికి యాదగిరిగుట్టకు వచ్చాం. ఇక్కడ ఆధార్ సెంటర్‌ను మూసివేశారని తెలియడంతో భువనగిరికి వెళ్లాల్సి వచ్చింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మండల కేంద్రంలో నూతన ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేయాల కోరుతున్నాం.

– మచ్చ విఘ్నేశ్వర్, మహబూబ్‌పేట

ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి



మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ లేకపోవడం చాలా బాధాకరం. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి దానికి ఆధార్ కార్డును లింక్ చేస్తున్నారు. యాదగిరిగుట్టలో ఉన్న ఆధార్ కేంద్రాన్ని అధికారులు మూసివేయడంతో వివిధ ప్రాంతాల నుంచి ఆధార్ సేవల కోసం వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆధార్ సేవల కోసం జిల్లా కేంద్రానికి వెళ్లాల్సి వస్తుంది. వెంటనే యాదగిరిగుట్ట పట్టణంలో ఆధార్ నమోదు కేంద్రాన్ని అందుబాటులోకి తేవాలని కోరుతున్నాం.

– బబ్బూరి శ్రీధర్, యాదగిరిగుట్ట

ప్రతిపాదనలు పంపించాం

యాదగిరిగుట్టలో గతంలో ఉన్న సెంటర్ కొన్ని కారణాల వల్ల మూసివేశాం. నూతన ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని, యూఐ డీఏఐ,కు రెన్యూవల్ ప్రతిపాదనలను వారం రోజుల క్రితం పంపించాం. యూఐడీఏఐ నుంచి అప్రూవల్ రాగానే యాదగిరిగుట్టలో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేస్తాం.

– సాయి, జిల్లా ఈ-మేనేజర్

మానవత్వం చాటుకున్న పంచాయతీ సిబ్బంది



వృద్ధుడికి స్నానం చేయించి నూతన వస్త్రాలు తొడుగుతున్న పంచాయతీ సిబ్బంది

రాజాపేట : అనారోగ్యంతో బాధపడుతు నడవలేని స్థితిలో ఉన్న మండల కేంద్రానికి చెందిన వృద్ధుడు కడవెర్గు లక్ష్మీనారాయణను గ్రామ పంచాయతీ సిబ్బంది చేరదీసి మానవత్వం చాటుకున్నారు. వివరాల ప్రకారం.. లక్ష్మీనారాయణ గత కొన్ని సంవత్సరాలుగా మండల కేంద్రంలో జీవిస్తున్నాడు. ఆయన భార్య సుభద్ర కొన్ని సంవత్సరాల క్రితం మృతి చెందింది. అతడికి ఎవరూ ఎవరూ లేకపోవడంతో స్థానికుల వద్ద భిక్షాటన చేసుకుంటు జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల ఆరోగ్యం క్షీణించడంతో స్నానం లేకుండా, చినిగిన దుస్తులతో ఉన్న ఆయనకు గురువారం పంచాయతీ సిబ్బంది స్నానం చేయించి, కొత్త దుస్తులు తొడిగించారు. గ్రామస్తుల సహకారంతో అనాథాశ్రమంలో చేర్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. లక్ష్మీనారాయణను చేరదీసిన పంచాయతీ సిబ్బందిని పలువురు గ్రామస్తులు అభినందించారు.

సంక్రాంతి సంబరాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ



వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

బొమ్మలరామారం: ఈ నెల 12,13,14 తేదీల్లో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిట్టా రాధమ్మ ఫౌండేషన్ సహకారంతో జిల్లా యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న సంక్రాంతి సంబరాల వాల్ పోస్టర్‌ను గురువారం మండల కేంద్రంలో యువజన సంఘాల సమితి నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఉద్యమ నాయకుడు జిట్టా బాలకృష్ణా రెడ్డి గ్రామీణ క్రీడలను నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో శేక్ హమీద్ పాష, బెల్లి చంద్రశేఖర్ యాదవ్, ర్యాకల రమేష్ యాదవ్, వినోద్, పోలగొని వెంకటేష్ గౌడ్, రామిడి రాంరెడ్డి,రాజమల్లారెడ్డి,రాసాల ప్రవీణ్ యాదవ్ పాల్గొన్నారు.

జిట్టా రామచంద్రారెడ్డి ఆశయసాధనకు కృషి చేయాలి

రాజాపేట : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు జిట్టా రామచంద్రారెడ్డి ఆశయసాధనకు కృషిచేయాలని సీపీఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం అన్నారు. గురువారం మండలంలోని బేగంపేట గ్రామంలో జిట్టా రామచంద్రారెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థూపం వద్ద చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి మూల పోచయ్య, నాయకులు వెంకటయ్య, రాములు, సత్తయ్య, లింగం, బాలయ్య, ఆదినారాయణ, స్వామి తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య శ్రీరాముడి అక్షింతల పంపిణీ



మోటకొండూర్ : కాటేపల్లిలో అక్షింతలు పంపిణీ చేస్తున్న భక్తులు

భువనగిరి రూరల్ : మండలంలోని పలు గ్రామాల్లో అయోధ్య రామాలయ అక్షింతలను గురువారం పంపిణీ చేశారు. వడాయిగూడెంలో సర్పంచ్ గుండు మనీష్‌గౌడ్ విశ్వహిందూ పరిషత్ నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి అక్షింతలను పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ తన ఆరు నెలల గౌరవ వేతనం రూ.30వేలను అయోధ్య శ్రీరాముడి ట్రస్టుకు విరాళంగా ఇచ్చి తన భక్తిని చాటుకున్నారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి సుక్కల శ్రీశైలంయాదవ్, బబ్బూరి సురేష్‌గౌడ్, మాటూరి ఉపేందర్‌గౌడ్, బబ్బూరి సుమన్‌గౌడ్, నీల అంజనేయులుగౌడ్, శెట్టి స్వామి, నోముల నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్ : మండలంలోని కాటేపల్లిలో అయోధ్య రామాలయ అక్షింతలను గురువారం ఇంటింటికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ మంత్రి రాజు, కర్రె ప్రవీణ్, కరుణాకర్, భూరెడ్డి జనమేజయరెడ్డి, పచ్చిమట్ల సతీష్, హరికృష్ణ, నాగరాజు, మహిపాల్, సాయి, శివ పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

వైద్యశిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయం



వలిగొండ : విద్యార్థులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది



యాదగిరిగుట్ట : పాతగుట్టలో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

వలిగొండ : గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని సర్పంచ్‌లు తుర్కపెల్లి మాదవి సురేందర్, మద్దెల సందీప్ అన్నారు. మండలంలోని గోకారం, జాలుకాల్వ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం దీవీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దీవీస్ ప్రతినిధులు జయంత్ కుమార్, వెంకట్ రాజు, సాయి కృష్ణ, పాఠశాలల ఉపాధ్యాయులు తదిత రులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: మున్సిపాలిటీ పరిధిలోని పాతగుట్టలో మాజీ ఎంపీటీసీ సాధునేని మధుకర్ ఆధ్వర్యంలో ఆర్.వీ.ఎం చారిట్రబుల్ ట్రస్టు ఆస్పత్రి సహకారంతో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య బృందం మేనేజర్ మంచినీళ్ల లక్ష్మణ్, డాక్టర్ రవళి, అపూర్వ, స్ఫూర్తి, జాస్మిన్, 8వ వార్డు కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్‌యాదవ్, నాయకులు బందారపు బిక్షపతి, గుండ్లపల్లి భరత్‌గౌడ్, గడ్డమీది సాయిలు, కై రంకొండ వినోద్, మాటూరి నవీన్, గడ్డమీది నర్సింహ, కాటంరాజు, సాయి, నవీన్, రాము పాల్గొన్నారు.

చేనేత పథకాల అమలులో పాలకుల నిర్లక్ష్యం

మోత్కూరు : చేనేత పథకాల అమలులో పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ఆరోపించారు. గురువారం మున్సిపల్ కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమం కోసం చేనేత మిత్ర, చేనేతకు చేయూత, చేనేత బీమా లాంటి పథకాలను ప్రవేశపెట్టిందని గుర్తుచేశారు. చేనేత మిత్ర పథకంలో నూలుపై 40శాతం సబ్సిడీ అమలులో ప్రస్తుత ప్రభుత్వం జాప్యం చేయడంతో పెరిగిన నూలు, రంగుల ధరలతో చేనేత కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నాయన్నారు. తక్షణమే పథకం అమలుకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూలు, రంగుల ధరలు పెరిగినా నేసిన బట్టల అమ్మకాలు లేక పూటగడవని పరిస్థితిలో జీవనం సాగిస్తున్న చేనేత కార్మికులను ఆదుకోవాలిందే అన్నారు. జీఎస్టీ పేరుతో పన్నులు వేసి చేనేత కార్మికుల బతుకులతో చెలగాట మాడుతున్నారని అన్నారు. చేనేత మిత్ర పథకం ద్వారా నూలుపై 40శాతం సబ్సిడీ కార్మికుల ఖాతాల్లో జమ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. సమావేశంలో చేనేత కార్మిక సంఘం నాయకులు గర్దాస్ నర్సింహ, శేఖర్ తదితరులు ఉన్నారు.

ఉద్యమకారుల కేసుల వివరాలు ఇవ్వాలి



వినతిపత్రాన్ని అందజేస్తున్న ఉద్యమకారులు

భూదాన్‌పోచంపల్లి : తెలంగాణ ఉద్యమకారుల కేసులకు సంబంధించిన వివరాలు, ఎఫ్ఐఆర్ నంబర్లు ఇవ్వాలని కోరుతూ పోచంపల్లికి చెందిన పలువురు ఉద్యమకారులు గురువారం ఎస్ఐ విక్రమ్‌రెడ్డిని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కందాడి సుధాకర్‌రెడ్డి, దొడ్డమోని చంద్రంయాదవ్, బైరు రామాంజనేయులుగౌడ్, ఎస్.సత్యనారాయణ, బాలనర్సింహ, రామకృష్ణ, కిరణ్, జెన్నయ్య, యాదగిరి, మారయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

మోత్కూరు : 2024–25 విద్యా సంవత్సరానికి గురుకుల పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని మోత్కూరు ప్రభుత్వ గురుకుల ఎస్సీ బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.వెంకటస్వామి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 6వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా అప్లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

ఈ - కేవైసీ నిరంతర ప్రక్రియ

మోత్కూరు : వంట గ్యాస్ కనెక్షన్‌కు సంబంధించిన ఈ-కేవైసీ బయోమెట్రిక్ నిరంతర ప్రక్రియ అని మోత్కూరు భారత్ గ్యాస్ కార్యాలయం ఇన్‌చార్జ్ ఆంజనేయులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ - కేవైసీ బయోమెట్రిక్ చేయించుకునేందుకు భారత్ గ్యాస్ కార్యాలయం ఎదుట ఉదయం 6 గంటలకే బారులుదీరుతున్నారన్నారు. ఈ - కేవైసీ చేయించుకుంటే రూ.500లకు గ్యాస్ సిలిండర్ ఇస్తారనే అపోహను నమ్మొద్దన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

వలిగొండ : మండలంలోని పహిల్వాన్‌పురం గ్రామానికి చెందిన రేపాక యాదయ్య అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని పలువురు నాయకులు పరామర్శించారు. ఏజీఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.

బీఆర్ఎస్ సమావేశం వాయిదా

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలో శుక్రవారం నిర్వహించాల్సిన ఆలేరు నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని వాయిదా వేసినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ ముఖ్య నాయకుల నియోజకవర్గ స్థాయి విస్తృత స్థాయి సమావేశం త్వరలోనే నిర్వహిస్తామని తెలిపారు.

‘ప్రజా పాలన’ను సద్వినియోగం చేసుకోవాలి



భూదాన్‌పోచంపల్లి : కనుముకుల గ్రామ సభలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



తుర్కపల్లి : దరఖాస్తులను పరిశీలిస్తున్న జెడ్పీ సీఈఓ

భూదాన్‌పోచంపల్లి : ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కనుముకుల, మెహర్‌నగర్ గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి విద్యాసాగర్, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, తహసీల్దార్ వీరాబాయి, ఎంపీడీఓ బాలశంకర్, ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షురాలు బత్తుల మాధవిశ్రీశైలంగౌడ్, సర్పంచులు కోట అంజిరెడ్డి, సిర్పంగి స్వాతివెంకటేశ్, ఎంఆర్ఐ వెంకట్‌రెడ్డి, ఏఈ వెంకటేశం, పాక మల్లేశ్‌యాదవ్, పాక నర్సింహ పాల్గొన్నారు. అలాగే మున్సిపల్ కేంద్రంలోని 6,7వ వార్డుల్లో నిర్వహించిన ప్రజాపాలనలో ప్రత్యేకాధికారి దేవ్‌సింగ్, మున్సిపల్ కమిషనర్ నర్సింహారెడ్డి, కౌన్సిలర్లు కర్నాటి రవీందర్, గుండు మధు, ఏఓ ఏజాజ్ అలీఖాన్, మేనేజర్ శ్రీనివాసస్వామి పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : భువనగిరి మండలంలోని వడాయి గూడెం, జమ్మపురం, కూనూరు, చీమలకొండూర్, గౌస్ నగర్ గ్రామాల్లో గురువారం ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీటీసీ సుబ్బూరు బీరు మల్లయ్య, సర్పంచ్‌లు గుండు మనీష్ గౌడ్, అంకర్ల మురళి, జిలుగు సతీష్ పవన్, ఈర్ల పద్మ, ఎంపీటీసీ రాంపల్లి కృష్ణ, పాశం శివానంద, రమేష్, జెడ్పీ డిప్యూటీ సీఈఓ శ్రీనివాస్ రావు, ఎంపీడీవో నరేందర్ రెడ్డి, తహసీల్దార్ అంజిరెడ్డి, ఎంపీఓ అనురాధ, ఆర్ఐ భద్రయ్య, శ్రీనివాస రెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు.

వలిగొండ : ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ నూతి రమేష్ అన్నారు. గురువారం మండలంలోని నాగారం, పులిగిల్ల, నరసాయగూడెం, పులిగిల్ల గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. నాగారంలో జరిగిన గ్రామ సభలో ఎంపీపీ నూతి రమేష్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు తీగల కిష్టయ్య, జక్క వెంకట్ రెడ్డి, తుమ్మల దామోదర్, రాచకొండ బచ్చయ్య, ఎంపీటీసీలు బెలిద సునీత నాగేశ్వర్ ,పల్లెర్ల భాగ్యమ్మ, రాజు, పసల జ్యోతి విజయ్, ఎల్లయ్య, మండల ప్రత్యేక అధికారి శేఖర్ రెడ్డి, ఎంపీడీఓ గీతా రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఏఓ అంజనీదేవి, ఏపీఓ కేథారీశ్వర్, ఆర్ ఐ మనోహర్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ తోటకూరి అనురాధ అన్నారు. శుక్రవారం మండలంలోని గౌరాయపల్లి, చిన్నగౌరాయపల్లి, చిన్నకందుకూరు, పెద్దకందుకూరు గ్రామాల్లో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభల్లో పాల్గొని మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ ప్రభాకర్ రెడ్డి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీఓ చంద్రశేఖర్, ఏఓ రాజేష్ కుమార్, సర్పంచ్‌లు బీమగాని రాములు, నమిలె రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

మోటకొండూర్: మండలంలోని చందేపల్లి, తేర్యాల గ్రామాల్లో గురువారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ దూదిపాల మున్నీ, సంజీవరెడ్డి, సత్యనారాయణగౌడ్, నెమ్మాణి స్వప్నసుబ్రహ్మణ్యం, గంగరాజు సాగర్, గంగుల సంజీవరెడ్డి, గంధమల్ల జహంగీర్, బెజ్జెంకి మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని పెద్దపడిశాల, తుర్కలశాపురం గ్రామాల్లో గురువారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అభయహస్తం గ్యారంటీల దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు రావుల మల్లేష్, జక్కుల భిక్షమయ్య, మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వరరావు, తహసీల్దార్ జలకుమారి, ఎంపీడీఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.

మోత్కూరు : ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి యాదయ్య అన్నారు. గురువారం మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్‌రెడ్డి, తహసీల్దార్ డి.రాంప్రసాద్, ఎంపీటీసీ ఆకవరం లక్ష్మణాచారి, సర్పంచ్ ఎలుగు శోభ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంతో పాటు కొరటికల్, పారుపల్లి గ్రామాల్లో గురువారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, సర్పంచ్‌లు జన్నాయికోడె నగేష్, కోల సత్తయ్య, లగ్గాని రమేష్ గౌడ్, ఎంపీటీసీ బండ హంసమ్మ, ఎంపీడీఓ ఎండి నిరంజన్, ఇన్‌చార్జ్ తహసీల్దార్ పార్థ సింహరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ షఫీయోద్దీన్, ఆర్ఐ చిప్పలపెల్లి యాదగిరి, ఎంపీఓ పద్మావతి పాల్గొన్నారు.

రామన్నపేట: మండలంలోని కొమ్మాయిగూడెం, సర్నేనిగూడెం, జనంపల్లి, ఉత్తటూరు గ్రామాల్లో గురువారం ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన గ్రామ సభలో ధరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ లాల్‌బహదూర్, ఎంపీడీఓ జలేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు జెల్లెల లక్ష్మమ్మ, ధర్నె రాణి, రేఖ యాదయ్య, కోళ్ల స్వామి, పంచాయతీ కార్యదర్శులు లావణ్య, సుధ, కాంగ్రెస్ జిల్లా నాయకుడు మారెపల్లి మల్లారెడ్డి, ఎర్ర శేఖర్ కూనూరు క్రిష్ణ, పోలగోని నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : గ్రామసభలను పకడ్బందీగా నిర్వహించాలని మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణ సిబ్బందికి సూచించారు. గురువారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గట్టుసింగారంలో నిర్వహించిన ప్రజాపాలనలో ఎంపీపీ దర్శనాల అంజయ్య కలిసి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రమౌళి, తహసీల్దార్ శేషగిరిరావు, డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని వాచ్యాతండా, కడపగండితండా, ప్లోరగడ్డతండా, రాధానగర్‌తండాల్లో గురువారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారులు జైపాల్‌రెడ్డి, మాన్యనాయక్, తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీఓ రాములు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

చౌటుప్పల్ : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తుప్రాన్‌పేట గ్రామంలో గురువారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. అనంతరం అభయ హస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శ్రీలక్ష్మి, తహసీల్దార్ హరికృష్ణ, ఎంపీడీఓ సందీప్‌కుమార్, ఏఓ ముత్యాల నాగరాజు, సర్పంచ్‌లు చక్రం జంగయ్య, బూరుగు చంద్రకళ పాల్గొన్నారు.

మున్సిపాలిటీ పరిధిలో..

మున్సిపాలిటీ పరిధిలోని 14, 16వ వార్డుల్లో గురువారం ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఆర్డీఓ జగన్నాథరావు, మున్సిపల్ కమిషనర్ సోలీపురం భాస్కర్‌రెడ్డి, ప్రత్యేకాధికారి శ్రీలక్ష్మి, కౌన్సిలర్లు సందగళ్ల విజయసతీష్, పోలోజు శ్రీధర్‌బాబు, ఎండీ. బాబాషరీఫ్, గోపగోని లక్ష్మణ్, బండమీది మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని సింగారం, కుర్రారం, బేగంపేట గ్రామాల్లో గురువారం ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన గ్రామ సభలో అభయ హస్తం దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ దామోదర్, ఎంపీడీఓ జ్ఞానప్రకాష్, ఎంపీఓ దినకర్, సర్పంచులు కర్ల కర్ణాకర్, జూకంటి మమత బాలస్వామి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

తుర్కపల్లి: ప్రజా పాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని నాగాయపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ సభల్లో ఆరు గ్యారంటీ పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఉమాదే వి, ఎంపీటీసీ కోమటిరెడ్డి సంతోషభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

బొమ్మలరామారం : గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రౌండ్ వాటర్ డీడీ, మండల నోడల్ అధికారి జ్యోతి కుమార్ తెలిపారు. మండలంలోని మేడిపల్లి, తూంకుంట, ఫక్కీరుగూడెం, రామలింగంపల్లి గ్రామాల్లో గురువారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభల్లో పాల్గొని మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ సరిత, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, డీటీ రామానుజచార్యులు, ఎంఆర్ఐ వెంకట్ రెడ్డి, విజయరామరావు,ఆయా గ్రామాల సర్పంచ్‌లు సుర్వీ గోవింద్ గౌడ్, మేడబోయిన గణేష్. యంజాల కళ, లక్ష్మి, ఎంపీటీసీలు ఏర్వ హేమంత్ రెడ్డి,బోయిని లత నర్సింహ పాల్గొన్నారు.

కోర్టు ఏర్పాటుకు స్థలం కేటాయించాలి



అడిషనల్ కలెక్టర్‌కు వినతి ఇస్తున్న బీసీ సంఘం నాయకులు

యాదగిరిగుట్ట: పట్టణంలో నూతన కోర్టు ఏర్పాటు చేసేందుకు స్థలం కేటాయించాలని కోరుతూ బీసీ సంఘం ఆధ్వర్యంలో గురువారం అడిషనల్ కలెక్టర్ భాస్కర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాధూరి అచ్చయ్య, ములుగు నరసింహ, ఉపాధ్యక్షుడు బొజ్జ సాంబేష్ పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని వినతి

భువనగిరి : రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని కోరుతూ సామాజిక వేత్త బట్టు రాంచంద్రయ్య, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పల్లగోర్ల మోదిరాందేవ్ యాదవ్ గురువారం డీసీహెచ్‌ఎస్‌కు వినతి పత్రం అందజేశారు. ఆస్పత్రికి వచ్చే గర్భిణులకు ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహించాలన్నారు. 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఎల్ఓసీ అందజేత



బాధితురాలికి ఎల్ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

వలిగొండ : మండలంలోని నరసాయగూడెం గ్రామానికి చెందిన ఎడవెల్లి కావ్య అనారోగ్యానికి గురికావడంతో ఆమె ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం నుంచి రూ.లక్ష ఎల్ఓసీ మంజూరైంది. ఈ చెక్కును స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి గురువారం బాధితురాలికి అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, ఎంపీటీసీ పసల జ్యోతి, తుమ్మల శ్రీనివాస్ పాల్గొన్నారు.